ఆదుర్తి ఆర్ట్స్ సమర్పించు **కృష్ణ** నటించిన

శ్రీ విజయకృష్ణా మూవీస్

పంచాయితీ

కలర్

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం **విజయనిర్మల**

నిర్మాతలు

ఆదుర్తి భాస్కర్, ఎస్.రమానంద్

నిర్వహణ

ఎమ్.యస్.ప్రసాద్, ఎస్.రవికుమార్

సంగీతం: కె.వి.మహదేవన్



పూర్ణా రిలీజ్

తారాగణం

కృష్ణ, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, నాగభూషణం, త్యాగరాజు, గిరిబాబు, కాంతారావు, మిక్కిలినేని, హరిబాబు, సాక్షి రంగారావు, మాడా, కె. కె. శర్మ, కె. వి. చలం, ఏచూరి, ధమ్, యమ్. సత్యం, చిట్టిబాబు, సి. హెచ్. కృష్ణమూర్తి

విజయనిర్మల, విజయలలిత, రమాప్రభ, మమత, పండరీబాయి, ఫణి, సరోజ, కల్పనరాయ్, రామకుమారి, సావిత్రి

గెస్ట్ : జగ్గయ్య

స్క్రీన్‌ప్లే దర్శకత్వం :
శ్రీమతి విజయనిర్మల

నిర్మాతలు :
అడుర్తి భాస్కర్, ఎస్. రామానంద్

సంగీతం :
కె. వి. మహాదేవన్

కథా సంగ్రహము

నీతితోను, నిజాయితీతోను సమానత్వం కోసం గ్రామ ప్రజలకోసం పాటుబడిన గోపీ అనే యువకుని సాహసగాధ.

గోపీ జమీందారు రాజారావుగారి కుమారుడు, అతని తండ్రి మరణించిన తరువాత అతని మేనమామలైన భూషణం, భుజంగం, గోపీ వేరే ఉండటానికి ఒప్పుకుంటారు. కాని అతని తండ్రి రాజారావుగారికి నమ్మకస్తుడైన నౌకరు ధర్మన్న కొంతకాలం ఆ గ్రామములో ఉండమని కోరాడు.

ఆ గ్రామములో గోపి, ధర్మన్న కూతురైన గౌరిని, అతని కొడుకు మురళిని కలుసుకొన్నాడు. ఆ గ్రామములోని వాతావరణానికి వారి ఆదరణకు చాలా సంతోషించాడు. కాని అతని మేనమామల పద్ధతులు నెమ్మదిగా అర్థంచేసుకొన్నాడు.

భుజంగం ఆ వూరి ప్రెసిడెంట్, కాంట్రాక్టులలో దుర్వ్యవహారము చేసేవాడు. టీచర్ల జీతాలు కబళించేవాడు. ఒక్కమాటలో చెప్పాలంటే తన స్వార్థంకోసం, స్వప్రయోజనాల కోసం ఆ వూరిని ఉపయోగించుకుంటున్నాడు. అతని సోదరుడు భూషణం పెద్ద భూస్వామి. దారిద్ర్యంతో బాధపడుతున్న పేద రైతులకు చిన్న చిన్న మొత్తాలు అప్పుగా ఇచ్చి వాళ్ళ భూములను స్వాధీనము చేసుకొనేవాడు. భూషణం అనుచరులలో ఒకడైన రామయ్య మోసం చెయ్యటంలోను, క్రూరమైన పథకాలు వేయటంలోను ఆరితేరినవాడు. భుజంగం, భూషణం సోదరులు మరియు శేషయ్య ఆ వూరి పంచాయితీలో ముఖ్యులు. న్యాయాన్ని తమ చేతులలోనికి తీసుకొని వారి స్వార్థానికి తగినట్లుగా తీర్పులిచ్చేవారు. వారి తప్పు తీర్పుల ద్వారా అమాయక ప్రజలు మోసపోయేవారు.

తరువాత కథ వెండితెరపై చూడండి ।

పాటలు

పాట 1. రచన : గోపి

పాడినవారు : యస్.పి. బాలసుబ్రహ్మణ్యం

నేనెవరో తానెవరో
ఐనా కదలకుంది కళ్ళల్లో ఆ రూపు
ఎదలో ఎదుగుతోంది ఆమెపైని నా వలపు
॥నేనెవరో॥

రమ్మని కబురంపుతాది గాలితో
రెపారెపా మంటాది కోరికతో
ఆమె అందరి లాంటిది కానే కాదంట
ఆమె పేరు చెప్పనా ? పూబాలంట....
॥నేనెవరో॥

చీకటిలో వస్తాది నాకోసం
తొలిసంజ వరకు నాతోనే సావాసం
మా బంధం ఒకనాటిది కాదంట
ఆమె పేరు చెప్పనా ? ఎన్నెలంట....
॥నేనెవరో॥

పాట 2. రచన : ఆత్రేయ

పాడినవారు : సుశీల,
యస్.పి. బాలసుబ్రహ్మణ్యం

ఆమె : ఈ నేలకు తెలుసు నీటికి తెలుసు
చేలకు తెలుసు గాలికి తెలుసు నా మనసు
నీకు తెలియకుంటే అడిగి తెలుసుకో
తెలిశాక తెలియనట్టు దాచుకో

ఈ మొగ్గలతో పుట్టాను-పువ్వులతో పెరిగాను
ముసురుకునే తావిలా గాలితో ఎగిరాను
కన్నెవయసు వరిచేలో వెన్నునై వెలిశాను
సన్నని పంటకాలువ సంగీత మయ్యాను
ఈ అన్నిట ఉన్న నేను అందరికి
తెలుసు నా మనసు ॥నీకు॥

కోకిలమ్మ నడుగు నా గుండెలోని రాగాన్ని
మల్లెపువ్వునడుగు నా మనసుకున్న తెల్లదనాన్ని
కోడెదూడ నడుగు నా కోరికల వేగాన్ని
ఇన్ని చెబుతాయి నాలో ఉన్న నిజాన్ని

చేపపిల్లతో యీది చిట్టి అలలతో ఊగి
నా తల్లి ఈ గంగ నరనరాన పారంగ
నారోసిన దెవ్వడో నాకు తెలియకున్నా
నాజన్మ నొకరికి నేడు యిచ్చుకున్నాను
కాదంటే యిక్కడే కలువనై పుడతాను

డు: ఈ నేలకు తెలుసు నీటికి తెలుసు
చేలకు తెలుసు గాలికి తెలుసు నీమనసు
నిన్నుతెలుసుకున్నా నన్నుకలుపుకున్నా
నువ్వున్నచోటల్లా నేనున్నా....

పాట 3, రచన: డా. సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల,
యస్.పి. బాలసుబ్రహ్మణ్యం

అతడు: కళ్యాణమే వైభోగమే
కామందు అమ్మాయి పాలేరు అబ్బాయి
కలిసిన ఈ జంట అపురూపమే....
॥కళ్యాణమే॥

అతడు: కాసుల త్రాసులో ప్రేమను తూచే
కామందుల ఆట సాగదులే
కులముల పేరిట గుణమును అణిచే
గొప్పోళ్ళ పాచిక పారదులే

ఆమె : మంచి మనసు గెలిచిందీ
మమత విలువ తెలిసిందీ
పూరింటికీ పైడిమేడకూ
పొత్తు కొత్తగా కుదిరిందీ....
॥కళ్యాణమే॥

ఆమె : వెన్నెలతీగ మా పెళ్ళిపడుచు

అతడు: పున్నమి చందురుడు మా పెళ్ళికొడుకు

ఆమె : అందం, అందం చేరుకున్నాయి
అనురాగంలో అల్లుకున్నాయి

అతడు: ఆ బంధం మూడుముళ్ళుగా
ఆ యిద్దరి వలపు చల్లగా

ఆమె : ఆలయంలో గంటలన్నీ
అన్నాయి తథాస్తనీ ....

అతడు: తథాస్తు....

ఆమె : తథాస్తు....

ఇద్దరు: తథాస్తు.... ॥కళ్యాణమే॥

పాట 4. రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల, రమోల
యస్.పి. బాలసుబ్రహ్మణ్యం

అతడు: గాలి అందరిదైతే - నేల కొందరిదేనా
కష్టం అందరిదైతే – ఫలితం
కొందరికేనా ? ॥గాలి॥

అతడు: వేల వేల ఎకరాలు దోచుకుని
విర్రవీగేది ఒకరా
అంగుళం నేల నోచుకోలేక
అంగలార్చేది ఒకరా

ఇది ధర్మం కాదని తెలిసి - సమ
ధర్మంకోసం నిలిచి
భరతజాతి అడుగేసిందీ - బంజరు
భూములు పంచేసిందీ ||గాలి||
అతడు : తాతలు, తండ్రులు చేసిన అప్పులు
తమపై పడగా .... ఆ
అప్పుల నిప్పులలో తమ సర్వం
ఆహుతి కాగా
విలవిలలాడే పేదరైతులకు .... విముక్తి
ఈనాడే
వెట్టిచాకిరీ చరిత్రలో తుది-ఘట్టం ఈనాడే|గాలి|
ఆమె : ఆడపిల్లల ఎంటపడే ఆకతాయి
కుర్రమూకల
సోకులు యింకపై చెల్లవు రబ్బా
కుక్క కాటుకూ - చెప్పుదెబ్బా
చెప్పుదెబ్బా, తప్పదబ్బా - తప్పదబ్బా
చెప్పుదెబ్బా - మోకాలికీ, బోడితలకూ
ముడివేసే గుంటనక్కల
తతంగాలు యింక ఆఖరు రన్నా
కాదంటే వాళ్ళ బ్రతుకులు సున్నా....
నిండుసున్నా గుండు సున్నా -
గుండుసున్నా నిండుసున్నా

అతడు : పల్లె అనే పచ్చని పైరుకు - పట్టిన
చీడపురుగులు దులిపే
కొత్తయుగం వచ్చిందీ - సరికొత్త
బ్రతుకు నిచ్చిందీ ....

పాట 5. రచన : శ్రీ గోపి
పాడినవారు: యస్.పి. బాలసుబ్రహ్మణ్యం

ఒక రాదే దాగుడుమూత
ఇంకొకరికి గుండెకోత
ఎవరు యిలా నడిపించేది
దీని కెవరు బదులిచ్చేది ?.... ||ఒక||
ఒక రెమ్మ చిగురిస్తుంది
ఒక కొమ్మ మోడవుతుంది
ఆ నేరం నేలది కాదా ?
ఆ వేదన, మోడుకు లేదా ? ||ఒక||
కాలానికి కాలు నిలువదు
కన్నీటికి జాలి తెలియదు
వయసేమో వలపిస్తుంది
మనసేమో విలపిస్తుంది.... ||ఒక||
ఏ బంధం ముడిపెడతాడో
ఎప్పు డెలా విడగొడతాడో
దైవానికి ఇది చెలగాటం
మనిషికేమో ప్రాణసంకటం ||ఒక||

సాంకేతిక నిపుణులు

కథ	బాలమురుగన్
మాటలు	సత్యానంద్
పాటలు	ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, గోపి
నేపధ్యగానం	ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల
కెమెరా	పి. గోపీ కృష్ణ
స్టంట్	రాఘవులు
డాన్స్	శ్రీనివాస్
ఆర్ట్	తోట హేమాచందర్
స్టిల్స్	ఆర్. నాగరాజారావు
మేకప్	సి. మాధవరావు
కాస్ట్యూమ్స్	కృష్ణారావు
సౌండ్ ఇంజనీర్	ఎ.ఆర్. స్వామినాధన్ (విజయా గార్డెన్స్)
ప్రోసెసింగ్	ప్రసాద్ కలర్ లేబరేటరీ
పబ్లిసిటీ-ఇన్-చార్జ్	మోహన్ కుమార్
పబ్లిసిటీ డిజైనర్	ఈశ్వర్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	ఆర్. పద్మనాభన్
ఆఫీసు మేనేజరు	బి. వెంకటేశ్వరరావు
అసోసియేట్ డైరెక్టర్స్	జి. సత్యం, శేషు
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్	ఎస్. రవికుమార్, ఎమ్.ఎస్. ప్రసాద్
ఎడిటింగ్	ఆదుర్తి, హరినాథ్

శాంతి ప్రెస్, విజయవాడ-2.


ఆదుర్తి ఆర్ట్స్ సమర్పించు కృష్ణ నటించిన
శ్రీ విజయకృష్ణా మూవీస్
పంచాయితీ
కలర్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం విజయనిర్మల
ఆదుర్తి భాస్కర్, ఎస్.రమానంద్
ఎమ్.యస్.ప్రసాద్, ఎస్.రవికుమార్
సంగీతం కె.వి.మహదేవన్